



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 25 అక్టోబర్ 2025


## యస్.బి.ఐ.టి. విద్యార్థికి 2 లక్షల ఆర్థిక చేయూత



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి అప్పికట్ల సాయికిరణ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ఫిబ్రవరి నెలలో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన అప్పికట్ల బాలకృష్ణ వ్యవసాయ పనులలో ప్రమాదవశాత్తు మృతి చెందటంతో

2లో




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం మిర్చి నూతన మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ల చరిత్రలో యావత్ తెలంగాణ కే మోడల్ మార్కెట్ గా మారబోతోంది. 155 కోట్లతో ఆధునిక వసతులతో మిర్చి మార్కెట్ నిర్మాణం కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఈ ఏడాది ఫిబ్రవరి 26 న పనులు ప్రారంభించారు. నిర్మాణ రంగంలో

2లో

## తెలంగాణ మోడల్ మార్కెట్‌గా

# ఖమ్మం మిర్చి మార్కెట్




## హాస్టల్ బాలికలకు

# భరోసా ఎక్కడ..?

-హాస్టల్ బాలికలకు భరోసా ఎక్కడ..?
-సమస్యలకు మోడల్ గా మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్
- సందర్శించి ఆగ్రహించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్
-హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం
-శిథిలావస్థలో హాస్టల్ భవన నిర్మాణం
-స్లాబ్ పెచ్చులు ఊడుతున్న వైనం.
- పొంచి ఉన్న పెను ప్రమాదం.
-భయం గుప్పెట్లో హాస్టల్ బాలికలు

2లో

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....





## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

-: అడిషనల్ డీసీపీ లా&అర్డర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డీసీపీ లా -అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సీటి ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. అడిషనల్ డీసీపీ లా -అర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లా -అర్డర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రాణాలిచ్చి.. విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ దే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా

2లో

# తెలంగాణ మోడల్ మార్కెట్‌గా ఖమ్మం మిర్చి మార్కెట్

-155 కోట్లతో ఆధునిక వసతులతో మార్కెట్ నిర్మాణం
-1937 లో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ప్రారంభం
-1967 లో ప్రత్యేక మిర్చి మార్కెట్ ఏర్పాటు
-2017 లో పోటెత్తిన మిర్చి బస్తాలతో స్థలం లేక మార్కెట్ ధ్వంసం చేసిన రైతులు
-ప్రస్తుతం 80 వేల మిర్చి బస్తాల సామర్థ్యం నుంచి 2 లక్షల బస్తాల సామర్థ్యం తో నిర్మాణం
-చక్కటి వసతులతో రైతు విశ్రాంతి భవనం
-మోడల్ మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల
-మార్కెట్ రంగంలో ఐకాన్ గా నిలవనున్న ఖమ్మం మిర్చి మార్కెట్
.... నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం పట్ల సీఎం రేవంత్ మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం మిర్చి నూతన మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ల చరిత్రలో యావత్ తెలంగాణ కే మోడల్ మార్కెట్ గా మారబోతోంది.155 కోట్లతో ఆధునిక వసతులతో మిర్చి మార్కెట్ నిర్మాణం కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఈ ఏడాది ఫిబ్రవరి 26 న పనులు ప్రారంభించారు.నిర్మాణ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఏజిలిటీ అండ్ భూమి ఇన్ ఫ్రా కంపెనీ వారు నిర్మాణం చేస్తున్నారు.

**నూతన మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల**

ఉమ్మడి రాష్ట్రంలో మిర్చి పంట అనగానే గుర్తొచేది గుంటూరు తర్వాత ఖమ్మం మార్కెట్. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చరిత్ర చూస్తే 1937 లో ప్రారంభం అయింది.అన్ని రకాల పంటల ఉత్పత్తులు క్రయ విక్రయాలు సాగేవి.కాల క్రమంలో 1967 లో మిర్చి మార్కెట్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మిర్చి సాగు పెరిగి మార్కెట్ కు బస్తాలు పోటెత్తేవి2017 మార్కెట్ సామర్థ్యం 80 వేల బస్తాలు ఉంటే లక్ష కు పైగా మిర్చి బస్తాలు అమ్మకానికి రాగా మార్కెట్ లో గందరగోళం నెలకొంది. పోటెత్తిన మిర్చితో కొనుగోళ్లు సకాలంలో జరగక రైతులు కోపోద్రిక్తులు గా మారి మార్కెట్ ధ్వంసం చేశారు..ఖమ్మం మిర్చి మార్కెట్ లో రైతుల అవస్థలకు శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదర్శ రైతైన తుమ్మల గారే వ్యవసాయ శాఖ మంత్రిగా గౌరవ రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఉండటం రైతులకు వరంగా మారింది.ఖమ్మం లో నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం చేపట్టాలని యావత్ తెలంగాణ మార్కెట్ లకు మోడల్ గా ఉండేలా మంత్రి తుమ్మల స్వయంగా రూపకల్పన చేశారు.ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి రైతు సంఘాలు ట్రేడర్లతో చర్చించి మోడల్ మార్కెట్ ప్లాన్ రూపకల్పన చేసారు.

**.....రైతులు ఆత్మ గౌరవంతో పంటలు అమ్ముకునేలా మార్కెట్ నిర్మాణం....**

ఆరుగాలం రెక్కల కష్టం చేసే రైతులు విత్తు నాటిన నుంచి మొక్క ను కన్నబిడ్డలా సాకి పైరు కు చీడ పీడలు లేకుండా రైతులు తమ కలల పంట సాగు చేస్తే, తీరా చేతికందే నాటికి అకాల వర్షాలు రైతన్న కష్టం నీటి పాలు చేసే దుస్థితి .చేతికందిన మిర్చి మార్కెట్ లో అమ్మడానికి వస్తే మిర్చి బస్తాలు పెట్టే సౌకర్యం లేక రైతులు కాలకృత్యాలు తీర్చుకోవాలని చూస్తే సరైన వసతులు లేక, ఎండలో వానలో తమ రెక్కల కష్టం అమ్ముకోవడం పురిటి నొప్పులుగా మారాయి. అదంతా గతం ఇక మీదట రైతులు తమ మిర్చి పంట అమ్ముకోవడం కోసం వస్తే వారి మిర్చి బస్తాలు దింపడానికి సరైన వసతులు ,వారు తమ కష్టాలు మర్చిపోయేలా చక్కని విశ్రాంతి భవనం నిర్మాణం.మూడు టాయిలెట్ బ్లాక్స్ 4 ఆర్వో వాటర్ ప్లాంట్స్ నిర్మాణం చేస్తున్నారు.రైతులుటిఫిన్స్



భోజనాలు చేసేలా హైజీనిక్ గా ప్లాన్ చేశారు.రైతులు ఖమ్మం మిర్చి మార్కెట్ కు వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా తమ పంట అమ్ముకుని రైతులు ఆత్మ గౌరవంతో ఉండేలా మంత్రి తుమ్మల ఎంతో పట్టుదలతో నూతన మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసారు.ప్రస్తుతం ఉన్న 80 వేల బస్తాలు సామర్థ్యం ఉంటే రెండు లక్షల బస్తాలు సామర్థ్యం తో నూతన మార్కెట్ నిర్మాణం చేస్తున్నారు......నూతన మిర్చి మార్కెట్ లో ఆధునిక సౌకర్యాలు ఇలా ఖమ్మం నూతన మిర్చి మార్కెట్ లో సౌకర్యాలు చూస్తే 15 ఎకరాల స్థలంలోట్రాన్సాక్షన్ షెడ్లు 6 నిర్మాణం చేస్తున్నారు.ప్రీ ఇంజినీరింగ్ బిల్డింగ్ టెక్నాలజీ తో నిర్మాణం చేస్తున్నారు.....రెండు అంతస్తుల తో నిర్మాణం చేసే మెజనైన్ ఫ్లోర్ ప్రత్యేకత చూస్తే గ్రౌండ్ ఫ్లోర్ లో మిర్చి విక్రయాలు ఫస్ట్ ఫ్లోర్ లో రైతు విశ్రాంతి భవనం దడవాయి మీటింగ్ హాల్‌ట్రేడర్స్ అండ్ కమీషన్ ఏజెంట్స్ మీటింగ్ హాల్స్ ఏర్పాటుకు నిర్మాణ ప్లాన్ చేశారు..... అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మూడు అంతస్తులతో నిర్మాణం చేస్తున్నారు.....ఒక్కో షెడ్ 121 మీటర్లు పొడవు 27 మీటర్ల వెడల్పు తో నిర్మాణం చేస్తున్నారు.....రానున్న రోజుల్లో షెడ్స్ పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.

**.....సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం**

ఖమ్మం లో నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆత్మ గౌరవంతో పంటలు అమ్ముకునేలా మార్కెట్ నిర్మాణం చేస్తున్న సీఎం రేవంత్ మంత్రి తుమ్మల చరిత్రలో నిలుస్తారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## హాస్టల్ బాలికలకు భరోసా ఎక్కడ..?

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

మోడల్ స్కూల్ హాస్టల్ సమస్యలకు మోడల్ గా నిలిచింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా.. టేకులపల్లి మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో వసతులు కరువయ్యాయి. సమస్యల సుడిగుండంలో బాలికల హాస్టల్ కొట్టుమిట్టాడుతుంది. టేకులపల్లి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో అనేక సమస్యలు వెలుగు చూస్తున్నాయి. తవ్వే కొద్ది బయట పడుతున్నట్లు... చూసే కొద్ది సమస్యలు ఒక్కొకటిగా కనిపిస్తున్నాయి. పరిశీలనకు వచ్చిన అధికారులు విస్తుపోయే సమస్యలు దర్శనమిచ్చాయి. హాస్టల్లో ఉంటున్న బాలికల బాధలు వర్ణాతీతం. వసతి గృహ భవనాన్ని నిర్మించిన పది సంవత్సరాలకే శిథిలావస్థకు చేరుకుంది. బాలికలు నివాస గదులలో స్లాబు పెచ్చులు ఊడి పడడంతో అనుక్షణం భయంతో గడుపుతున్నారు. ఏ క్షణాన స్లాబ్ పెచ్చులు ఊడి తమ మీద పడతాయని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు బాలికలు. నాటి భవన నిర్మాణ కాంట్రాక్టర్ ఇసుకలో సిమెంటు కలపటం మర్చిపోయి ఉంటాడని చూసినవారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహ భవన నిర్మాణం, నేడు వసతి గృహ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం విద్యా సంక్షేమ మౌలిక వస్తువుల అభివృద్ధి సంస్థ ఆదర్శ పాఠశాల అనుబంధ బాలికల వసతి గృహాన్ని టేకులపల్లి గ్రామంలో 2015 సంవత్సరంలో రూ. 128 లక్షలు అంచనా విలువతో 25/08/2015 న నాటి ఆర్ అండ్ బి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న వసతిగృహం నేడు శిథిలావస్థకు చేరుకుంది. గదులలో స్లాబులు ఒరిగి ప్రమాదం అంచున ఉన్నాయి. హాస్టల్ సదుపాయాలు సమస్యలపై విద్యార్థునులు గురువారం ఆందోళన చేపట్టారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నంలో పురుగులు, కాలం చెల్లిన కూరగాయలతో భోజనం పెడుతున్నారని, ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ హాస్టల్ విద్యార్థునులు బైఠాయించారు. ఈ



విషయం శుక్రవారం న్యూస్ ఛానల్లో, వార్తాపత్రికలో ప్రచురితరమవడంతో జిల్లా అధికారుల యంత్రాంగంలో చలనం కలిగింది. స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిసిడిఓ తులసి, బాలికల వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. హాస్టల్ నిర్వహణ, బాలికల సమస్యలపట్ల వారు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గదులను, వంటగదిని, వంట సామాగ్రి భద్రపరచు గదిని సబ్ కలెక్టర్ పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాద అంచున ఉన్న గదులను పరిశీలించారు. ఆహారమేను లో నాణ్యత లోపాలను గుర్తించారు. ఎస్ఓ, హాస్టల్ వార్డులను వివరణ అడిగి వారిపై నివేదికను తయారు చేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ని ఆదేశించారు. మూడురోజుల్లో చర్యలు తీసుకున్నారో తెలపాలని కోరారు.



## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి
## : అడిషనల్ డీసీపీ లా -అర్డర్



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఏదాది రక్తదానం చేస్తున్న ఎస్సై వేముల సుధాకర్ రెడ్డిని ఈ రోజు 32 వ సారి రక్తదానం చేసిన ఎస్సై ను పోలీస్ అధికారులు అభినందించారు.







**మొదటిపేజీ తరువాయి**

అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధనంగా సకాలంలో రక్తం అందించలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. భారీ ఎత్తున యువత, పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజల ఒదరిని తరలివచ్చి150 మంది రక్తదానం చేయడం అభినందనీయ మన్నారు.రక్తదానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. 32 సార్లు రక్తదానం చేసిన ఎస్సై వేముల సుధాకర్ రెడ్డి ని అధికారులు అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు బాలకృష్ణ, భానుప్రకాశ్, మోహన్ బాబు, సత్యనారాయణ, ఉస్మాన్ షరీఫ్, రాజిరెడ్డి,ఆర్ ఐలు కామ రాజు, శ్రీశైలం, సురేష్ ,సాంబశివరావు, డాక్టర్ వేణుమాధవ్ సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ,ఆటో యునియన్ పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థికి 2 లక్షల ఆర్థిక చేయూత

**మొదటిపేజీ తరువాయి**

విద్యార్థి చదువులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ స ందర్భంగా విద్యార్థి ని ధైర్యపరుస్తు, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని భరోసానిచ్చారు .ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల లేదా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, అర్ధంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవల ంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కళాశాలలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ మరియు పి.జి. విద్యార్థులందరికి ప్రతి సంవత్సరం ప్రమాదభీమా పథకాన్ని కళాశాల యాజమాన్యం పునరుద్దిస్తున్నా రని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళా శాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు చెల్లించాలి..

**-ఎకరానికి రూ.91 లక్షలు చెల్లించాలని డిమాండ్..**

**-ఇళ్ల స్థలానికి గజానికి రూ.20 వేలు చెల్లించాలి..**

**-గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు వినతి...**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 24)తెలంగాణ రాష్ట్రంలోని డబ్లింగ్ లైన్ నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని లబ్ధిదారుల ఆవేదన.డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల్లో వ్యవసాయ భూములు,ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులందరికీ మార్కెట్ రేటు ప్రకారం చెల్లించి న్యాయం చేయాలని భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరికి సింగరేణి గ్రామంలో ని భూ నిర్వాసితులంతా వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రైల్వే లైన్ డబ్లింగ్ భూ నిర్వాసితుల తో గ్రామ సభ నిర్వహించారు.ఈ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొని భూసేకరణ నిబంధనలను వెల్లడించారు.భూ నిర్వాసితులు ఇచ్చిన విన్నపాలను కూడా ఉన్నతాధికారులకు నివేదిస్తానని గ్రామసభలో తెలిపారు. ఈ గ్రామసభలో పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ ...సింగరేణి రెవెన్యూ గ్రామం నాన్ ఏజెన్సీ కాబట్టి వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.91 లక్షల చొప్పున, ఇండ్లు కోల్పోయిన వారికి గజం ఒక్కింటికి రూ.20 వేల చొప్పున మార్కెట్ రేటు



చెల్లించాలని భూ నిర్వాసితులు కోరారు. రెవిన్యూ రికార్డుల ప్రకారం మార్కెట్ వ్యాల్యూ చూసినా కారేపల్లికికి చెందిన భవనాసి గణేష్ సర్వే నెంబర్ 200/2/1/1 లో రూ .9148000 చూపుతోందని , గుండెబోయిన కోటేశ్వరరావుకు చెందిన సర్వేనెంబర్ 77ఆ/2 లో రూ .1125000 గా నమోదయిందని ,ఇదే గ్రామానికి చెందిన ముండ్ల సుధాకర్ సర్వేనెంబర్ 52అ/6 లో రూ.1125000 గా భూభారతిలో మార్కెట్ వాల్యూ నమోదయి ఉన్నదని పేర్కొన్నారు.ఈ ముగ్గురు రైతుల పేర్లు భూసేకరణ ఫైనల్ గెజిట్ జాబితాలో ఉన్నాయి కాబట్టి ఈ మార్కెట్ వ్యాల్యూలను కూడా పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని భూ నిర్వాసితులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ గ్రామసభలో తహసిల్దార్ రమేష్, రైల్వే జేఈ శ్రీకాంత్, ఏవో అశోక్, సర్వేయర్ కిరణ్ పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి

**-ఐదు రోజుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ అండ్ మెషిన్ లెర్నింగ్ వర్క్‌షాప్**

**-ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు సి ఎస్ ఎం ఎ ఐ డివిభాగం ఆధ్వర్యంలో "రియల్-టైమ్ ప్రాజెక్టులతో కృత్రిమ మేధస్సు %డ% యంత్ర అభ్యాస ఫండమెంటల్స్" పై ఐదు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్ ను శుక్రవారం నాడు ప్రారంభించారు.ఈ వర్క్‌షాప్‌ను కళాశాల అధ్యక్షులు కాటేపల్లి నవీన్ బాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత యుగం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత యుగమన, ప్రతి రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ విస్తృత ప్రాధాన్యత పొందుతున్నాయని పరిశ్రమలు, విద్యా రంగం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లోని టెక్నాలజీలు విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్నాయని ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తాయని, అలాగే ప్రయోగాత్మక జ్ఞానం పెంపొందిస్తాయని, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పొందిన అనుభవాన్ని భవిష్యత్తులో తమ ప్రాజెక్టలలో, కెరీర్‌లో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ టెక్నాలజీలు ప్రపంచాన్ని మార్చుతున్న రెండు ప్రధాన శక్తులని, ఈ రంగాల్లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలు ఉంటాయని, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు కేవలం సిద్ధాంత జ్ఞానం కాకుండా, ప్రాక్టికల్ అనుభవం కూడా పొందుతారని, రియల్ టైమ్ ప్రాజెక్టులపై పనిచేయడం ద్వారా డేటా అనాలిసిస్, మోడల్ బిల్డింగ్, ప్రిడిక్షన్, మరియు ఆటోమేషన్ వంటి అంశాలను లోతుగా అర్థం చేసుకోగలుగుతారని, ఈ అవకాశాన్ని






విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని, తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచి, పరిశ్రమలో ముందంజలో నిలవాలని, మరియు కళాశాలకి మాతృభూమికి మంచి పేరు తేవాలని తెలిపారు.రిసోర్స్ పర్సన్ సయ్యద్ రిజ్వాన్ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ యొక్క ప్రాథమిక సూత్రాలను, డేటా హ్యాండ్లింగ్, మోడల్ ట్రైనింగ్, ప్రిడిక్షన్ టెక్నిక్స్, మరియు రియల్ టైమ్ ప్రాజెక్టుల రూపకల్పన గురించి సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రతిరోజూ ప్రాక్టికల్ సెషన్లలో విద్యార్థులకు వివిధ రకాల డేటా ఆధారిత ప్రాజెక్టుల రూపొందించి తమ నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకునేలా మరియు పరిశ్రమలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, అనుభవజ్ఞానం పొందుతారని, విద్యార్థులు నేర్చుకున్న దానిపై అంచనా పరీక్షలు నిర్వహించి దానిలో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థినులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ యొక్క ఉద్దేశ్యం విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడమని, మరియు వారి ఆవిష్కరణాత్మక ఆలోచనలకు దారితీయడమని, ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని తన భవిష్యత్తు సాంకేతిక కెరీర్‌లో విజయవంతం అవ్వాలని తెలిపారు.

ఐదు రోజుల వర్క్ షాప్ భాగంగా రిసోర్స్ పర్సన్స్ ఉమాశంకర్ పారెళ్ళ, సయ్యద్ బాజీ, సయ్యద్ రిజ్వాన్, మరియు యశ్వంత్ గొడ్డేటి విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజన్ నరసింహారావు, సి ఎస్ ఎం ఏ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని సస్పెన్షన్‌పై ఎర్రగడ్డ గ్రామ ప్రజల ఆగ్రహం

**-"విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన"**

**-తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భూక్య కేశ్యాను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం భారీగా నిరసన తెలిపారు.తమ పిల్లల విద్యకు అంకితభావంతో సేవలందిస్తున్న,ఉపాధ్యాయుడిని అకారణంగా సస్పెండ్ చేయడం, అన్యాయమని. తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భూక్య కేశ్యా సస్పెన్షన్ కారణంగా పాఠశాలలో బోధన పూర్తిగా దెబ్బతిందని, విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.తక్షణమే ఉపాధ్యాయుడిని విధుల్లోకి తీసుకోకపోతే, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మరింత తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నినాదాలు చేస్తూ ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు.గ్రామ విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన ఉపాధ్యాయుడిని ఇలా సస్పెండ్ చేయడం ప్రజలకు నచ్చదని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు టేకుమట్ల బాబురావు, గద్దల సురేష్, మేడ రామయ్య, మేడ నాగన్న, గోవింద బిక్షం, పాలకుర్తి రమేష్, గోవింద ఉపేందర్, గోవింద నాగరాజు, గుంటేటి మంగయ్య, పసలాది రవి, తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**-మధిరలో ప్రత్యేక బస్సులకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన డిపో మేనేజర్ డి. శంకర్రావు**

**మధిర సూర్య మేజర్ :**

కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోరిక మేరకు పలు పుణ్యక్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్ రావు తెలిపారు. శుక్రవారం మధిరలో ప్రత్యేక బస్సులకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సదవకాశాన్ని ప్రయాణికులు, భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శంకర్రావు మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు మధిర డిపో నుండి పంచరామాలకు, అన్నవరం అదేవిధంగా అరుణాచలానికి(కార్తీక పౌర్ణమి కి) ప్రత్యేక డీలక్స్ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు అయినా తెలిపారు .ఈ కార్తీకమాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మధిర నుండి పంచారామాలు అదేవిధంగా అన్నవరానికి డీలక్స్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసిన్నట్లు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంతాల ప్రయాణికులు భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

**చార్జీ వివరములు:** అన్నవరం (ఒకవైపు చార్జీ మాత్రమే),పెద్దలకు : 770/-,పిల్లలకు :430/ - ,పంచారామాలు (రాను పోను కలిపి),పెద్దలకు: 2,000/-,పిల్లలకు: 1,020/-మరిన్ని వివరాలకు 6301151730 నెంబర్ సంప్రదించాలన్నారు.



# పట్టణ కూలీలకు కూడా ఉపాధి హామీ పని కల్పించాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జునరావ్

**కల్లూరు అక్టోబర్24(సూర్య న్యూస్):**
శుక్రవారం కల్లూరులో రావి వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో తన్నీరు కృష్ణార్జున రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోయి కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, పనులు లేక వలసలు వెళ్లాల్సి వస్తుందని, కాబట్టి వెంటనే ఉపాధి హామీ పనులు కొనసాగించాలని అన్నారు .అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు కూడా ఉపాధి హామీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వందరోజుల పనిని 200 రోజులుగా చేయాలని ఉపాధి పనిలో కనీస కూలి 600 రూపాయలుగా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గతంలో పనిచేసిన కూలీలకు ఇంత వరకు ఉపాధి డబ్బులు రాలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అధిక వర్షాల వల్ల అన్ని రకాల వ్యవసాయ పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్ర నష్టాల్లో ఉరుకుపోయారని, రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి తగిన విధంగా గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళారులు పండిన కొద్ది పంటను కూడా ఇష్టానురాజ్యంగా కొనుగోలు చేస్తున్నారని రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా రాకుండా కొర్రీలు పెడుతున్నారని దీన్ని వెంటనే నివారించాలని ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వ కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అందించాలని




పెన్షన్లు 2000 రూపాయల నుంచి 4000 రూపాయలు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని ,వికలాంగులకు 6000 ఇస్తామని చెప్పి వాటిని కూడా అమలు చేయలేదని, ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి వాటిని కూడా ఇవ్వటం లేదని వీటన్నింటినివెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం దెబ్బతింటున్న దని ,దీంతో వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన అన్నారు వ్యవసాయ కార్మికులకు గ్రామాల్లో ఉండే పేదలకు నిరంతరం ఉపాధి కల్పిస్తూ సమగ్ర చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బీరవల్లి బాబు ,బంక లక్ష్మయ్య, నాయుడు రజిని, నాయుడు కృష్ణ వాసు ,కంచ పోగు జమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

## - ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి నిరంతరం కృషి చేయాలని ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపోను సందర్శించి రికార్డులను పరిశీలించిన అనంతరం డిపో మేనేజర్ కార్యాలయం నందు డిపో ఏడీసీలు, కంట్రోలర్స్ తో సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని కోరారు. ముందుగా డిపో గ్యారేజ్ పరిశీలించి, నిర్వహణపై తగు సూచనలు చేశారు.డిపో అభివృద్ధిలో ఉద్యోగులకు తిలక పాత్ర కాబట్టి వారితో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఈ పి కే, ఓ ఆర్ పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు. కల్లూరు బస్టాండు, బంజర బస్టాండులను పరిశీలించారు. గతంలో మాదిరిగా డిపో అభివృద్ధికి ప్రత్యేక ఉద్యోగి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై అధికారులు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరి.సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఏ బీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ కాపాస్ యాప్ పై రైతులకు అవగాహన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీపురం, పెద్దబీరవల్లి గ్రామాలలో కిసాన్ కపాస్ యాప్ పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఈ సీజన్ నుండే పత్తిని సీసిఐ కేంద్రాలలో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కిసాన్ కాపాస్ అనే మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోని, జిన్నింగ్ మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకువెళ్లి విక్రయించుకోవాలని తెలిపారు. పత్తి పంట వేసుకున్న రైతులందరూ సంబంధిత క్లస్టర్ ఏఈవోలు వద్దకు వెళ్లి పంట నమోదు వెబ్సైటులో మీ యొక్క మొబైల్ నంబర్ సరిగ్గా వుందో లేదో చూసుకొని లేని యెడల మీ మొబైల్ నంబర్ సరిచేసుకోవాలన్నారు.



మొబైల్ నంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సీసీఐ లో అమ్ముకోవడం కుదరదని పత్తి రైతులందరూ ఇది గమనించి మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నంబర్ సరిచేసుకోవాలని రైతులను కోరారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోగుల హరికృష్ణ, పండగ అనూష, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కలుపు మందు తాగి మహిళా ఆత్మహత్యాయత్నం

## - మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలింపు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



కలుపు మందు ను ఓ మహిళ కూల్ డ్రింక్ లో కలిపి తాను తాగి తమ పిల్లలకు తాగించిన సంఘటన సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీకి చెందిన పటాన్ సల్మా (28) ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుంది. భర్త సలీం బజాజ్ షోరూం లో మెకానిక్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా పటాన్ సల్మా, సలీం దంపతులకు పటాన్ నస్మిన్,( 9) సయాన్ (6) కుమారులతో కలిసి జీవిస్తుండగా తల్లి సల్మా శుక్రవారం కలుపు మందు ను కూల్ డ్రింక్ లో కలిపి పిల్లలకి ఇవ్వగా నస్మిన్, పెద్ద కుమారుడు తాగేందుకు నిరాకరించి బయట పారిపోయాగా, చిన్న కుమారుడు సయాన్ కలుపు మందు కలిపి కూల్ డ్రింక్ ను తల్లితో పాటు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి స్థానిక సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించి తల్లి సల్మా, చిన్న కుమారుడు సయాన్, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య సేవలు నిమి త్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు, ఆత్మహత్యాయత్నానికి కుటుంబ కలహాలే కారణమని భావిస్తున్నారు.

# గ్రామ పాలన అధికారుల సంఘం మండల అధ్యక్షులుగా 'జువ్విశెట్టి'

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



గ్రామ పాలన అధికారుల సంఘం బోనకల్ మండల అధ్యక్షులుగా నారాయణపురం జీపీఓ జువ్విశెట్టి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక తహశీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పరిపాలన అధికారుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చిరునోముల జీపీఓ గొట్టుముక్కల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా ఆళ్లపాడు జీపీఓ షేక్ బాషా, కోశాధికారిగా కలకోట జీపీఓ జంగాల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా లక్ష్మీపురం జీపీఓ జింకల సుజాత, గౌరవ అధ్యక్షులుగా బోనకల్ జీపీఓ తిరుమలశెట్టి శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. మండల గ్రామ పాలన అధికారుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జువ్విశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని గ్రామ పాలన అధికారులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి అందరి తోడ్పాటుతో కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు. మండల గ్రామ పాలన అధికారుల సంఘం నూతన కార్యవర్గానికి మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# కర్నూలు బస్సు ప్రమాద సంఘటన లో మృత్యుంజయుడు

## - సత్తుపల్లి వాసి క్షేమం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



హైదరాబాదు నుంచి బెంగళూరు నేషనల్ హైవే 40 పై కర్నూలు వద్ద బస్సు ప్రమాద దుర్ఘటనలో సత్తుపల్లి వాసి స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది, ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ పరిధిలోని ప్రకాశం పంతులు రోడ్డుకు చెందిన మన్నేపల్లి సత్యనారాయణ 28 అనే యువకుడు హైదరాబాద్ డి ఆర్ టి ఐ లో గత కొంతకాలంగా ఉద్యోగం లో విధులు నిర్వహిస్తుండగా ఆఫీస్ పని మీద గురువారం రాత్రి సత్యనారాయణ హైదరాబాదు నుంచి బెంగళూరుకు బయలుదేరగా కర్నూలు వద్ద బస్సు ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో మృత్యుంజయుడిలా క్షేమంగా బయటపడ్డాడు, దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. స్వల్ప గాయాలతో బయటపడిన సత్యనారాయణ వెంటనే తిరిగి హైదరాబాదుకు చేరుకున్నట్లు, మన్నేపల్లి సత్యనారాయణ క్షేమంగా ఉన్నట్లు ఆయన తండ్రి తెలిపారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

46 డివిజన్ పరిధిలోని ప్రధాన పారిశుద్ధ్య సమస్యలను లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మేయర్ పునుకొల్లు నీరజ మరియు యువ నాయకులు తుమ్మల యుగంధర్ గ తెలియజేయగా వారు మున్సిపల్ అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించగా ... అట్టి పనులనుకార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఈరోజు పర్యవేక్షించారు. ప్రధానంగా మంత్రి తుమ్మల గారి సహకారంతో ఇటీవల నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఎప్పుడు మురికి నీళ్లు నిలువ ఉండి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నందున ఈరోజు ప్రత్యేక వాహనం ద్వారా మురుగును తొలగించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఫిషరీస్ ఆఫీస్ వెనుక భాగం నుండి %ఖీజ×% బైపాస్ రోడ్ వరకు గల కాలువలో గల మురికి వ్యర్థాలను %జీజదీ%తో తొలగించడం జరిగింది. రేపు కూడా సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, మున్సిపల్ శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, జవాన్ శ్రీనివాస్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, నర్సిరెడ్డి, మురళి, ఓరుగంటి రాజనరేష్, మున్సిపల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు





**మధిర,సూర్య మేజర్ న్యూస్:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో మధిర సిహెచ్ సి మెడికల్ సూపరింటెండెంట్ డా. కనకపుడి అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా మాతాశిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డా. రామారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ వైద్య విధానపరిషత్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సమావేశంలో మధిర ప్రభుత్వ హాస్పటల్ తోపాటు పీహెచ్ సీ బనిగండ్లపాడు, పీహెచ్ సీ మాటూరుపేట, పీహెచ్ సీ దెందుకూరు వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మాతాశిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డా. రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసార సంఖ్య పెంచాలన్నారు. గర్భిణీలకు అవగాహన కల్పించి, అవసరమైన ఐరన్, కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణీలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీల పల్స్ రేట్ చెకప్, స్కానింగ్ సమయానికి జరిగేలా చూసి, వారిని సమయానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తూ ఉండేలాప్రోత్సహించాలన్నారుహాస్పిటల్ కానుపు మీద డాక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టి డెలివరీలు పెంచాలని, దీనికి క్రింది స్థాయి సిబ్బంది సహకరించాలన్నారు. అదే విధంగా మధిర ప్రభుత్వహాస్పిటల్ లో త్వరలో ఆపరేషన్ దియేటర్ ల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి సిజెరియేన్ ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ డాక్టర్ లు వీరబాబు, పృథ్వి రాజ్, ప్రశాంత్ రామ్మోహన్ నాయక్, మోదుగు వెంటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, షహనాజ్ మరియు పారామెడికల్ సిబ్బంది ఆశలు పల్లె దావఖాన్ సిబ్బంది బీడీకే సిబ్బంది ఎఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మోడల్ స్కూల్ పనితీరు బేష్

## - అభినందించిన ఎమ్మెల్యే రాకమయి దయానంద్.





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

టేకులపల్లి మోడల్ స్కూల్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సందర్శించారు. పాఠశాల రికార్డులు, పనితీరు,ఫలితాలపై ఆరా తీసి జిల్లాస్థాయి ర్యాంకులు సాధించినందుకు ప్రిన్సిపల్ టీ బి రూపస్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొరవ డిన మౌలిక వసతులు, ఫర్నిచర్ గూర్చి ప్రిన్సిపల్ వారికి వివరిం చారు. ఎమ్మెల్యే నిధులతో వార ంలో కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. డిపిఆర్లు తయారు చేయించి సిద్ధపర చాలని ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలి తాలు సాధి ంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, అసమర్తి విశ్వనాథ్, పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

వనం రఘునాథ్-రుక్మిణి దంపతుల కుమార్తె రుచిత-గురుతేజల వివాహం హైదరాబాద్ చంపాపేట మందా యాదగిరి గార్డెన్ నందు జరిగింది.. ఈ వివాహ వేడుకకు హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు,కె ఎల్ నరసింహారావు, కొత్త గోపి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బి నాగేశ్వరరావు, వేణు మరియు కృష్ణమూర్తి తదితరులు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఐఎన్టియుసి ఆటో కార్మికులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ హెడ్ కోటర్స్ నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఐఎన్టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని రక్తదానం చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ , ఏసిపిలు రమణమూర్తి , శ్రీనివాసులు , సీఐలు బాలకృష్ణ , భానుప్రకాశ్ , మోహన్ బాబు , సత్యనారాయణ , ఉస్మాన్ షరీఫ్ , రాజిరెడ్డి , ఆర్ ఐలు కామరాజు , శ్రీశైలం , సురేష్ , సాంబశివరావు , డాక్టర్ వేణుమాధవ్ సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ , ఐఎన్టియుసి ఆటో యూనియన్ నాయకులు వీరేందర్ రెడ్డి , లక్ష్మీనారాయణ , ముల్లర్ , జానీ , సలీం పాషా , మధు , పండు , శేఖర్ , రాజేష్ , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కలిసి నవంబర్ 26వతేదీన జరిగే తన కుమార్తె పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి-ఉమారెడ్డి దంపతుల ఏకైక కూతురు శ్రీభార్గవిరెడ్డి పెళ్లి నల్లగొండ వాస్తవ్యులు ముదిరెడ్డి వెంకటరెడ్డి-శ్రీలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు హృదయ్ కుమార్ రెడ్డితో హన్మకొండ రాంపూర్ రెడ్డి కన్వెన్షన్ హాలులో వచ్చే నెల 26వతేదీ ఉదయం 10:46 గంటలకు జరుగుతుంది. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,వేం రామచంద్రారెడ్డిలు ఎంపీ రవిచంద్రను శుక్రవారం కలిసి పెళ్లి పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.

ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువు లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్%డ%బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ భక్తులు ప్రత్యేక పూజలు

### -శరణం అయ్యప్ప అంటూ శరణ ఘోష
### -ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో ప్రయాణించాలి
### -మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అయ్యప్ప మాలధారణ భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణ ఘోష మారుమోగింది.అయ్యప్ప భజన,ఆటా,పాటలతో సందడి చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ...ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలని సూచించారు.ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని అన్నారు.అయ్యప్ప దీక్ష ఆధ్యాత్మికం,ఆరోగ్యం కు దోహదపడుతాయని అన్నారు.గురుస్వామి మాదాసు శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో గురుస్వాములు కె.కోటేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదాసు శ్రీనివాసరావు,కొమ్మూరి నరేష్,నాగేందర్,నున్నా ఉదయ్,శంకర్,పావులూరి కోటేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యువతతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం : కూనంనేని

### -సిపిఐలో చేరిన డివైఎస్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్
### -సిపిఎంకు పలువురు రాజీనామా





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**
యువకులతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన -సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మారిన పరిస్థితుల్లో యువత రాజకీయాల వైపు దృష్టిసారించాలని ఆయన కోరారు. డివైఎఫ్ జిల్లా అధ్యక్షులు, సిపిఎం నాయకులు చింతల రమేష్ శుక్రవారం సిపిఎంకు, డివైఎఫ్స్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా సమక్షంలో సిపిఐలో చేరారు. కూనంనేని పార్టీ కండువ కప్పి పార్టీలోకి -ఆహ్వానించారు. రమేష్తో పాటు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామానికి చెందిన సిపిఎం శాఖ కార్యదర్శి జైపాల్, -సభ్యులు జ్యోతిబాస్, చంద్రమ్మ, మల్లెంపాటి రమేష్ సహా పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ విస్తరించాలన్నారు. ఆర్థిక అంతరాలు, పెరుగుతున్న మతోన్మాదం, హక్కుల హననం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు కమ్యూనిస్టులను కోరుకుంటున్నారన్నారు. యువతతోనే సమాజ మార్పు సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి -సభ్యులు ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎం. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన - మాజీ ఎంపీ నామ



ఖమ్మం/హైదరాబాద్, అక్టోబర్ 24: హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సుకు కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరటం తో పాటు, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద ఘటనలోని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని నామ కోరారు.

SWARNA BHARATHI
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)
UGC -Autonomous
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002
Private Un-Aided Non-Minority Institution

**TGPGECET SPOT ADMISSION NOTIFICATION FOR M.TECH.(C.S.E.), FOR THE A.Y. 2025-26**

Applications are invited for the admission into **I Year M.Tech. (C.S.E.).** course for the leftover **Seat 01** in No. after TGPGECET – 2025 counselling, for the Academic Year 2025-26.

The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website **www.sbit.ac.in/spot_admissions**. Candidates may attend for the SPOT admissions with all original certificates at **11 A.M.** on **31.10.2025** (Friday) at Main Block, SBIT college office. Tuition Fee is Rs. **57,000/-**.

| S.No. | Rank | Hall Ticket Number | Name of the Candidate | Course | Category | Details of Allotment |
|---|---|---|---|---|---|---|
| 1 | 6204 | 9514070235 | BANOTH BHASKAR | M.TECH. (C.S.E.) | ST | REG_ST_OU_GEN |

The above candidate obtained seat in Convener Quota, should report at least one day before the date of Spot admissions mentioned above, failing to do so, his admission will be treated as cancelled. The vacant seat may be filled by the candidates of the concerned category as per their merit in GATE or TG PGECET or qualifying degree marks in that order of preference.

**Eligibility Criteria:**
The candidate should have passed **B.E./B.Tech. /AMIE in CSE/ CSIT/Electronics & Computers Engg. /IT /Computer Science and Systems Engineering** (or) equivalent with **50% for OC and 45% for reserved categories.**
Admissions will be made strictly as per the guidelines of TGPGECET-2025. For further information please contact admissions section of the college.

Date: 24-10-2025

Dr. G. Raj Kumar, M.Tech., Ph.D., Principal
Sri G. Krishna, M.Sc., M.Ed. Chairman

Mobile: 9396888826, Ph.No. 8712112331, 8712712331, www.sbit.ac.in; principal@sbit.ac.in

సూర్య
www.suryaa.com
శనివారం 25 అక్టోబర్ 2025

# చట్టాలు-హక్కుల పై బాలికలు విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలపై పోలీస్ అధికారులు విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**





అవగాహన కల్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా ఎస్సై రామారావు వైరా మండలం ముసలిమడుగులోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు, మధిర ఇన్స్పెక్టర్ రమేష్ మధిర లోని బిసి బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు కారేపల్లి ఎస్సై గోపి కారేపల్లిలోని టిఎస్ మోడల్ స్కూల్ విద్యార్థులకు,రూరల్ పోలీసులు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెజిబివి పాఠశాల విద్యార్థులకు,చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు బాల్యవివాహాల నిర్మూలన చట్టం, పోక్సో చట్టాల



గురించి వైరా పోలీసులు అవగాహన కల్పించారు. బాలికలు చైతన్యవంతులైతేనే వారిపై జరుగుతున్న లైంగికవేధింపుల నుంచి రక్షణ పొందగలరని సూచించారు.అదేవిదంగా విద్యార్థినులపై వేధింపులను అడ్డుకోవడం, అసభ్యకరమైన ప్రవర్తనలను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించడం.సోషల్ మీడియా,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

# వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి..

### - మండల వ్యవసాయాధికారిణి వాణి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

వరి సాగుచేసిన రైతులు ప్రతికూల వాతావరణ ఏర్పడిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని గైగోల్లపల్లి గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు గింజ పాలు పోసుకునే దశ నుండి కోత దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమయంలో అక్కడక్కడా కంకి నల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందని, దీని నివారణకు స్పైరోమెసిఫిన్ లీటరు నీటికీ ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత వాతావరణంలో కాటుక తెగులు ఆశించే అవకాశం ఉందని దీని నివారణకు ప్రాపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి లేదా కార్బెండజిమ్ 50శాతం డబ్ల్యూపీ మందును 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ సంవత్సరం మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొదలవ్వనున్నాయని, రైతులందరూ వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను మద్దతు ధరకు విక్రయించాలి....

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -2025-26 మార్కెటింగ్ సీజన్ లో మొక్క జొన్న కొనుగోలుకు జిల్లాలో 5 కేంద్రాలు ఏర్పాటు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



2025-26 మార్కెటింగ్ సీజన్ లో మొక్క జొన్న పంటకు ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు 2 వేల 400 రూపాయలు కనీస మద్దతు ధరను ప్రకటించిందని, మద్దతు ధరకు పంట కొనుగోలుకు పక్కా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 1705 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 5456 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాతో, రైతుల నుంచి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు జిల్లా వ్యాప్తంగా 5 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా, రైతులు తమ పంటను తడి శాతం 14 శాతం లోపు ఉండేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.మధిర, ఎర్రుపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో, సింగరేణి మండలం మాదారంలో కారేపల్లి సహకార సొసైటీ లో, ముదిగొండలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.రైతులందరూ తేమ శాతం 14 శాతం లోపు ఉన్న పంటలను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అనారోగ్యంతో 9వ తరగతి విద్యార్థిని మృతి..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



కూసుమంచి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని గంధం నవ్య అనారోగ్యంతో శుక్రవారం తుదిశ్వాస విడిచింది. నవ్య పార్థివదేహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నవ్య తల్లిదండ్రులకు పాఠశాల తరపున పదివేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

### - పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. శుక్రవారం పెనుబల్లి మండలం లంకసాగర్ గ్రామం లో రాచబంటి లక్ష్మి, కృష్ణ ల ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల గృహప్రవేశం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారి కుటుంబం ఎమ్మెల్యే రాగమయికి ఘనంగా స్వాగతం పలికి కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి దయానంద లకు, మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ, చైర్మన్ కోటేశ్వరావు, లంక సాగర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్ హర్షణీయం

### -: పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్

### -జిల్లా విద్యాధికారిణి డా.శ్రీజ కి అభినందనలు

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**



విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలేసి,బయట చక్కర్లు కొడుతూ అడ్డంగా బుక్కైన తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూక్య కేశ్యాను జిల్లా విద్యాధికారిణి(డిఈఓ) డా.శ్రీజ విధుల నుండి సస్పెండ్ చేయడం హర్షణీయమని పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ప్రధానోపాధ్యాయుడుగా అనుభవం కలిగిన కేశ్యా పలుమార్లు పాఠశాల విధులకు హాజరైనట్లుగా ఎఫ్ఆర్ఎస్ యాప్ లో హజరు వేసుకుని,అనుమతి లేకుండా బయట తిరుగుతూ రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొనడం సరైంది కాదన్నారు.అదే విధంగా కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారి విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వికృత చేష్టలతో లైంగిక వేదింపులకి పాల్పడిన ఉపాధ్యాయుడు జి.వీరయ్య ను సస్పెండ్ చేసి,ఫోక్సో కేసు నమోదు చేయడం సంతోష దాయకం అని తెలిపారు.ఉపాధ్యాయుల పై వచ్చిన ఆరోపణల పై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి సస్పెన్షన్ వేటు పడేలా కృషి చేసిన జిల్లా విద్యాధికారిణి డా.శ్రీజ కి మస్తాన్ అభినందనలు తెలియజేశారు.